www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

సోమవారం
25-05-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 142

MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 5

## క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేత

సంగారెడ్డి, మే 24 (సిరిన్యూస్): సంగారెడ్డి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో వారం రోజులుగా కొనసాగిన "జమాయమ్మ జగ్గారెడ్డి క్రికెట్ టోర్నమెంట్–సీజన్ 2" ఘనంగా ముగిసింది. స్థానిక యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌కు క్రీడాభిమానుల నుంచి విశేష స్పందన లభించింది.

2




# అనుమానాస్పద బిల్డింగ్ పర్మిషన్ల కలకలం!




**ఆర్టీఐతో వెలుగులోకి వచ్చిన నిర్మాణ అనుమతుల వివాదం**

- పాటి గ్రామంలో చర్చనీయాంశం
- రికార్డుల్లో లేని పర్మిషన్లు.. పాటి గ్రామంలో చర్చనీయాంశం
- ఒకే సర్వే నంబర్‌పై అనుమానాస్పద అనుమతుల వ్యవహారం..?
- గ్రామ పంచాయతీ పేరుతో చలామణి అవుతున్న పర్మిషన్ పత్రాలు
- జీహెచ్ఎంసీ రికార్డుల్లో లేని నిర్మాణ అనుమతులు
- పాటి గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యవహారాలపై అనుమానాలు
- పర్మిషన్ పత్రాల ప్రామాణికతపై ప్రశ్నలు
- అనుమతి నంబర్లు రికార్డుల్లో లేవన్న అధికారులు

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ( జీహెచ్ఎంసీ పటాన్‌చెరు సర్కిల్ ) పాటి గ్రామంలో నిర్మాణ అనుమతులకు సంబంధించిన వ్యవహారం ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ రికార్డుల్లో లేని పర్మిషన్ పత్రాలు చలామణి అవుతున్నాయనే ఆరోపణలు వెలుగులోకి రావడంతో పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఒకే సర్వే నంబర్‌పై భారీ సంఖ్యలో నిర్మాణ అనుమతులు జారీ అయినట్లు చూపిస్తూ ప్లాట్ల విక్రయాలు, నిర్మాణాలు జరుగుతున్నాయనే ప్రచారం స్థానికంగా వినిపిస్తోంది. గ్రామ పంచాయతీ పేరుతో చలామణి అవుతున్న కొన్ని పర్మిషన్ పత్రాల ప్రామాణికతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. యూసుఫ్‌గూడకు చెందిన పాండు యాదవ్ సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని తెల్లాపూర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగానికి దరఖాస్తు చేశారు. పాటి గ్రామంలోని సర్వే నెంబర్ 207/AA/3కు సంబంధించిన నిర్మాణ అనుమతుల వివరాలను కోరగా కీలక సమాచారం వెలుగులోకి వచ్చింది.

రామచంద్రపురం,(పటాన్‌చెరు), (సిరి న్యూస్)



3

## యుద్ధప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లు

- ఈ నెలాఖరులోగా ప్రక్రియ పూర్తి చేయాలి
- మధ్యవర్తులు, మిల్లర్లపై నిఘా
- తాలు, తరుగు పేరుతో మోసం చేస్తే చర్యలు
- అకాల వర్షాలపై అప్రమత్తత
- ధాన్యం తడవకుండా జాగ్రత్తలు
- వేగంగా చెల్లింపులు.. ట్యాబ్ ఎంట్రీలు
- డేటా అప్‌డేషన్ పూర్తి చేయాలి
- మే 25 నుంచి 30 వరకు మహిళా సంక్షేమ వారోత్సవాలు
- 99 రోజుల ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహణ
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

4




సంగారెడ్డి, మే 24(సిరిన్యూస్): జిల్లాలో అకాల వర్షాల నేపథ్యంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ధాన్యం కొనుగోళ్లు, ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 25 నుండి 30 వరకు నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారోత్సవాలపై సమీక్ష చేపట్టారు.

## చెక్‌పోస్టులను అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీ!

- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదు
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, మే 24(సిరిన్యూస్): బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లా మీదుగా ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల నిర్వహణను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ శఅర్ధరాత్రి తనిఖీ చేశారు.



4

# క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేసిన నిర్మల జగ్గారెడ్డి

## సంగారెడ్డి జట్టుకు రూ. లక్ష బహుమతి

**సంగారెడ్డి, మే 24 (సిరిన్యూస్):** సంగారెడ్డి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో వారం రోజులుగా కొనసాగిన "జమాయమ్మ జగ్గారెడ్డి క్రికెట్ టోర్నమెంట్ -సీజన్ 2" ఘనంగా ముగిసింది. స్థానిక యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌కు క్రీడాభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఎన్‌జీసీసీ టీ జే ఆర్ సంగారెడ్డి జట్టు విజేతగా నిలిచి రూ.1 లక్ష నగదు బహుమతిని కైవసం చేసుకోగా, రన్నరప్‌గా నిలిచిన నిరంజన్-11 పటాన్‌చెరు జట్టుకు రూ.50 వేల నగదు బహుమతి అందజేశారు. అదేవిధంగా టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ విభాగాల్లో ప్రత్యేక నగదు పురస్కారాలు ప్రదానం చేశారు. కౌన్సిలర్ ఫైజ్ బావజీర్ పర్యవేక్షణలో, నిర్వాహకులు సర్ఫరాజ్, అజర్, ఫహీం, యబా, ఇమ్రాన్ సమన్వయంతో పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, ఆటల్లో గెలుపు-ఓటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో పాల్గొనడమే ముఖ్యమని పేర్కొన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. క్రమశిక్షణ, సమయపాలన వంటి విలువలు క్రీడల ద్వారా అలవడతాయని ఆమె అన్నారు.

### ఇండోర్ స్టేడియానికి రూ. 10 కోట్లు...

సంగారెడ్డిలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి జగ్గారెడ్డి సహకారంతో రూ.10 కోట్ల నిధులు మంజూరైనట్లు నిర్మల జగ్గారెడ్డి వెల్లడించారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్ కుమార్, వైస్ చైర్మన్ హఫీజ్ షేక్ షఫీ, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, నిర్వాహకులు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# మృతుని సభ్యులకు ఆర్థిక సాయం

## పంపు, మోటార్ సెట్ ను అందజేసిన ఎమ్మెల్యే రోహిత్ రావు







రామాయంపేట, మే 24 (సిరి న్యూస్) ఆదివారము నాడు రామా యంపేట మున్సిపాలిటీ పరిధి 11వ వార్డు కెసిఆర్ కాలనీలో అనారోగ్యంతో అన్నమైన రమేష్ చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ కాంగ్రెస్ కౌన్సిలర్లు అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 5000/-రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. వారి కుటుంబానికి అండదండగా ఉంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు చింతల యాదగిరి , 7వ వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యాదవ సంఘం నాయకులు మరియు ప్రభాకర్,దేవరాజు, లద్దే నర్సింలు, చంద్రం, గొంగళ్ల వెంకటి, బసన్నపల్లి రాజు, కెసిఆర్ కాలనీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### బోర్వెల్ తో పాటు, పంపు మోటార్ సెట్ పంపిణీ

మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్వంత నిధులతో రామాయంపేట మండలంలోని దంతేపల్లి గ్రామానికి కొత్త బోర్‌వెల్‌తో పాటు పంప్ మోటార్ సెట్‌ను అందజేశారు. గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆదివారం నాడు ఈ కార్యక్రమాన్ని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు అందజేశారు.





OFFICE OF THE DEPUTY COMMISSIONER,
GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
TELLAPUR CIRCLE, SERILINGAMPALLY ZONE

Lr.No: 9/RTI/TPS/MCT/2025 Dated: 20.12.2025.

Sub:- Tellapur circle, Serilingampally Zone- Town Planning Section- Information under Right to Information Act 2005 furnished regarding.

Ref: You are Application under RTI Act Dated: - 17.12.2025.

***** ***** *****

With reference with subject cited you are seeking the following information under Right Information act 2005, and same is furnished below.


| | Information asked | Information furnished |
|---|---|---|
| 1. | Request for furnishing information as to construction permission by Grama Panchayat in respect to the plot in Sy. No's 207/AA/3 Pati(V), Patancheru(M), Sangareddy(D). Permission Numbers:<br>1. 4/24, Dated:31.08.2024<br>2. 3/24, Dated:31.08.2024<br>3. 2/24, Dated:31.08.2024<br>4. 13/24, Dated:31.08.2024<br>5. 6/24, Dated:31.08.2024<br>6. 11/24, Dated:31.08.2024<br>7. 10/24, Dated:31.08.2024<br>8. 14/24, Dated:02.09.2024<br>9. 15/24, Dated:02.09.2024<br>10. 16/24, Dated:02.09.2024<br>11. 12/24, Dated:31.08.2024<br>12. 05/24, Dated:31.08.2024<br>13. 09/24, Dated:31.08.2024<br>14. 08/24, Dated:31.08.2024<br>15. 07/24, Dated:31.08.2024<br>16. 1/24, Dated:31.08.2024<br>17. 20/24, Dated:31.08.2024<br>18. 19/24, Dated:31.08.2024<br>19. 18/24, Dated:31.08.2024<br>20. 17/24, Dated:31.08.2024 | On Verification of the Pati (V) records, permissions were not found and not issued |

This is for your kind information.

Public Information officer
Tellapur Circle, Serilingampally Zone

To,
Sri A Pandu Yadav
Mob:8-3-228/678/5, Karmikanagar,Yousufguda, Mobile:9391157198

GOVERNMENT OF TELANAGANA






# అనుమానాస్పద బిల్డింగ్ పర్మిషన్ల కలకలం!

## ఆర్టీఐతో వెలుగులోకి వచ్చిన నిర్మాణ అనుమతుల వివాదం

- పాటి గ్రామంలో చర్చనీయాంశం
- రికార్డుల్లో లేని పర్మిషన్లు.. పాటి గ్రామంలో చర్చనీయాంశం
- ఒకే సర్వే నంబర్‌పై అనుమానాస్పద అనుమతుల వ్యవహారం..?
- గ్రామ పంచాయతీ పేరుతో చలామణి అవుతున్న పర్మిషన్ పత్రాలు
- జీహెచ్ఎంసీ రికార్డుల్లో లేని నిర్మాణ అనుమతులు
- పాటి గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యవహారాలపై అనుమానాలు
- పర్మిషన్ పత్రాల ప్రామాణికతపై ప్రశ్నలు
- అనుమతి నంబర్లు రికార్డుల్లో లేవన్న అధికారులు

రామచంద్రపురం,(పటాన్‌చెరు), మే 23, (సిరి న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం (జీహెచ్ఎంసీ పటాన్‌చెరు సర్కిల్) పాటి గ్రామంలో నిర్మాణ అనుమతులకు సంబంధించిన వ్యవహారం ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ రికార్డుల్లో లేని పర్మిషన్ పత్రాలు చలామణి అవుతున్నాయనే ఆరోపణలు వెలుగులోకి రావడంతో పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఒకే సర్వే నంబర్‌పై భారీ సంఖ్యలో నిర్మాణ అనుమతులు జారీ అయినట్లు చూపిస్తూ ప్లాట్ల విక్రయాలు, నిర్మాణాలు జరుగుతున్నాయనే ప్రచారం స్థానికంగా వినిపిస్తోంది. గ్రామ పంచాయతీ పేరుతో చలామణి అవుతున్న కొన్ని పర్మిషన్ పత్రాల ప్రామాణికతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. యూసుఫ్‌గూడకు చెందిన పాండు యాదవ్ సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని తెల్లాపూర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగానికి దరఖాస్తు చేశారు. పాటి గ్రామంలోని సర్వే నెంబర్ 207/AA/3కు సంబంధించిన నిర్మాణ అనుమతుల వివరాలను కోరగా కీలక సమాచారం వెలుగులోకి వచ్చింది.



దరఖాస్తులో పేర్కొన్న 1/24 నుంచి 20/24 వరకు ఉన్న నిర్మాణ అనుమతి సంఖ్యలపై అధికారులు రికార్డులు పరిశీలించారు. అయితే ఆ సంఖ్యలతో ఎలాంటి అనుమతులు జారీ కాలేదని, కార్యాలయ రికార్డుల్లో అవి లేవని పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ (PIO) రాతపూర్వకంగా వెల్లడించినట్లు సమాచారం. ఆగస్టు, సెప్టెంబర్ 2024 తేదీలతో చలామణి అవుతున్నట్లు చెబుతున్న ఈ పర్మిషన్ పత్రాల ప్రామాణికతపై ఇప్పుడు చర్చ కొనసాగుతోంది. ఆ పత్రాలను ఆధారంగా చేసుకుని ఏవైనా లావాదేవీలు జరిగాయా అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ రికార్డుల్లో లేని నిర్మాణ అనుమతులు ఎలా చలామణి అయ్యాయనే అంశంపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇదే సమయంలో పటాన్‌చెరు పరిసర ప్రాంతాల్లో ప్లాట్లు లేదా ఇళ్లు కొనుగోలు చేసే వారు సంబంధిత పర్మిషన్ పత్రాలను అధికారులతో ధృవీకరించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.





# యుద్ధప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లు

### మహిళా సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి, మే 24(సిరిన్యూస్):** జిల్లాలో అకాల వర్షాల నేపథ్యంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ధాన్యం కొనుగోళ్లు, ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 25 నుండి 30 వరకు నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారోత్సవాలపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. గోదాముల కొరత, లారీలు, హమాలీల సమస్యలు ఉన్నచోట వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులకు చెల్లింపులు వేగంగా అందేలా ట్యాబ్ ఎంట్రీలు, డేటా అప్‌డేషన్‌ను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెట్టే మధ్యవర్తులు, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. తాలు, తరుగు పేరుతో రైతులను మోసం చేసే వారిని ఉపేక్షించబోమన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25 నుండి నిర్వహించనున్న మహిళా సంక్షేమ వారోత్సవాలను నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ,జిల్లాలో అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన చర్యలు తీసుకోవాలని, వరి, మొక్కజొన్న కొనుగోళ్లను రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మహిళా సంక్షేమ వారోత్సవాల నిర్వహణలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి, షెడ్యూల్ మేరకు కార్యక్రమాలను సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ క్యాంపు కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, జిల్లా పౌర సరఫరాల అధికారి బాల సరోజ, సివిల్ సప్లై డీఎం జయశ్రీ, మెప్మా అధికారి రామాచారి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

### మే 25 నుంచి 30 వరకు "మహిళా సంక్షేమ వారోత్సవం" నిర్వహణ

- అన్ని శాఖల అధికారులు విజయవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి, మే 24(సిరిన్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మే 25 నుండి 30 వరకు జిల్లాలో "మహిళా సంక్షేమ వారోత్సవం" నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణ, స్వయం సహాయక సంఘాల బలోపేతం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మహిళా సంఘాల ఆర్థిక పురోగతికి దోహదపడే విధంగా అవగాహన కార్యక్రమాలు, రుణ మేళాలు, మార్కెటింగ్ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 25న అన్ని ఎఎల్‌ఎఫ్‌లు, టీఎల్‌ఎఫ్‌లు స్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మహిళా ఆర్థిక వారోత్సవంపై అవగాహన కల్పించనున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఎస్ హెచ్‌జీలు, ఎఎల్‌ఎఫ్‌లు సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేసి కార్యక్రమాలపై చర్చించనున్నారు. మే 26 నుండి 30 వరకు మహిళా సంఘాల ద్వారా ఉత్పత్తుల ప్రదర్శనలు, బ్యాంక్ లింకేజీ కార్యక్రమాలు, రుణ మేళాలు, డిజిటల్ లావాదేవీలపై అవగాహన, మార్కెటింగ్ అవకాశాలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మహిళా వ్యాపారవేత్తలకు అవసరమైన రిజిస్ట్రేషన్లు, లైసెన్సులు, ప్రభుత్వ పథకాల అనుసంధానంపై ప్రత్యేక సహాయం అందించనున్నారు. మే 27న మహిళా వ్యాపారవేత్తలకు మున్సిపాలిటీలలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా సేవలు అందించనున్నారు. మే 28న ఐఎంఎస్ కార్యక్రమాలపై అవగాహన, ఎస్హెచ్‌జీ మహిళల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మే 29న రుణ మేళాలు, మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం, ఎస్ హెచ్ జీ లకు రుణాల మంజూరు కార్యక్రమాలు చేపట్టనున్నారు. మే 30న పీఎంఎఫ్ఎంఈ పథకం కింద క్రెడిట్ లింక్ సబ్సిడీ రుణాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి అర్హులైన మహిళా సంఘాలకు ప్రయోజనాలు కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదపడే ఈ వారోత్సవ కార్యక్రమాలను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు.



# చెక్‌పోస్టులను అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీ!

- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదు
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి, మే 24(సిరిన్యూస్):** బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లా మీదుగా ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల నిర్వహణను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ శనివారం అర్ధరాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పుల్కల్, ఎంఎన్‌ఆర్, కవలంపేట్, ఇంద్రకరణ్, కొండాపూర్, మునిపల్లి చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. విధుల్లో పూర్తి అప్రమత్తంగా ఉండాలని, వాహనాల తనిఖీలు నిర్వహించే సమయంలో రిఫ్లెక్టివ్ జాకెట్లు ధరించి, లైట్ బ్యాటన్‌లను వినియోగించాలని సిబ్బందికి ఆదేశించారు. అదేవిధంగా ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా తప్పుడు వార్తలను ప్రచారం చేసినా, సోషల్ మీడియాలో అసత్య సందేశాలను ఫార్వర్డ్ చేసినా అలాంటి సంఘ విద్రోహ శక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.